# గ్రామాల్లో ఘనంగా హరితోత్సవం

- ధర్మసాగర్‌లో సంపద వనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజయ్య, కలెక్టర్ సిక్తా పట్నాయక్
- ఎల్కతుర్తిలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్
- ఊరూరా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు



ధర్మసాగర్ : మొక్కను నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే రాజయ్య, కలెక్టర్ సిక్తా పట్నాయక్



ఎల్కతుర్తి : హరితోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

ధర్మసాగర్, జూన్ 19 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో సోమవారం ఘనంగా తెలంగాణ హరితోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరూరా మొక్కలు నాటారు. ధర్మసాగర్ గ్రామంలో రెండు ఎకరాల్లో నూతనంగా తెలంగాణ దశాబ్ది సంపద వనాలు పెంచే కార్యక్రమాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే టీ రాజయ్య, కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రాంగణంలో వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఏ పథకం ప్రవేశపెట్టినా అది దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వాతావరణ సమతుల్యత కోసం తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మొక్కలు విరివిగా పెంచితేనే సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ నాలుగు మొక్కలు నాటాలని కోరారు. తెలంగాణ సంపద వనాల ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందన్నారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మూడేళ్లలో తెలంగాణలో హరితహారంలో నాటిన మొక్కలకు గాను దేశంలోనే ప్రథమ స్థానం దక్కిందన్నారు. ధర్మసాగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది సంపద వనాలు జిల్లాకు మోడల్‌గా ఉండాలని సూచించారు. ఇక్కడ సుమారుగా 3 ఎకరాలలో 4 విభాగాల్లో పలు రకాల మొక్కలను పెంచేందుకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీల్లో సంపద వనాలను ఏర్పాటు చేయాలన్నారు. ధర్మసాగర్‌లోని ఇరిగేషన్ భూములను గుర్తించి, మొక్కలను నాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌కుమార్, తహసీల్దార్ ఎం రజిని, ఎంపీడీవో జవహర్‌రెడ్డి, జడ్పీటీసీ పిట్టల శ్రీలత, ఫారెస్టు డిపార్టుమెంట్ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. కాగా, మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ హరితోత్సవంలో భాగంగా ఆయా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, గ్రామస్తులు సంయుక్తంగా మొక్కలను నాటారు.

**వేలేరు మండలంలో..**

వేలేరు : తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా వేలేరు మండలంలోని లోక్యతండ, గొల్లకిష్టంపల్లి, వేలేరు, శాలపల్లి, మద్దెగూడెం, పీచర గ్రామాల్లో ఎమ్మెల్యే రాజయ్య ప్రగతి నివేదన యాత్ర చేశారు. లోక్యతండాలో మొక్కలు నాటారు. రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, వైస్ ఎంపీపీ సంపత్, పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగరావు, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు, వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, మండల కోఆర్డినేటర్ బిల్లా యాదగిరి, ఎంపీడీవో ప్రసన్న, కోఆప్షన్ సభ్యుడు ఎండీ జానీ, సర్పంచ్‌లు అనురాధ, పరమేశ్వరి, మోహన్, అంజమ్మ, మ్యాక రవీందర్, ఎంపీటీసీలు జ్యోతి, సంధ్య పాల్గొన్నారు. కాగా, రాత్రి పీచర గ్రామంలో ఎమ్మెల్యే రాజయ్య పల్లె నిద్రచేశారు.

**హరితహారం తెలంగాణకు మణిహారం**

ఎల్కతుర్తి : సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం తెలంగాణకు మణిహారం లాంటిదని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కాకతీయ వనవిహారలో నిర్వహించిన హరితోత్సవంలో జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా వనవిహార్‌లో మొక్కలను నాటారు. అక్కడ పెంచుతున్న వివిధ రకాల చెట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ హరితహారం నేడు దేశానికి రోల్ మోడల్ అన్నారు. అనంతరం ఎల్కతుర్తి పీహెచ్‌సీలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అందజేశారు. కార్యక్రమాల్లో ట్రైనీ ఐపీఎస్ అంకిత్‌శంకర్‌వార్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి ఎంపీపీలు మేకల స్వప్న, జక్కుల అనిత, భీమదేవరపల్లి జడ్పీటీసీ వంగ రవి, ఫారెస్ట్ రేంజ్ అధికారి మయూరి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, తహసీల్దార్ గుజ్జుల రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో తూర్పాటి సునీత, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, బూర్గుల రామారావు, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, పీహెచ్‌సీ వైద్యుడు సయ్యద్ ఎఖ్తేదార్ అహ్మద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, నాయకులు గొల్లె మహేందర్ పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి మండలంలో..**

భీమదేవరపల్లి : మండలంలోని గ్రామాల్లో హరితోత్సవం ఘనంగా జరిగింది. గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ముల్కనూరులో అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటగా జడ్పీటీసీ వంగ రవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేశ్, అప్పని పద్మ, ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో యాదగిరి, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ పాల్గొన్నారు.

**కమలాపూర్‌లో..**

కమలాపూర్ : హరితోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ తడక రాణి మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కల్యాణి, సర్పంచ్ విజయ, ఎంపీడీవో పల్లవి, ఎంపీటీసీలు రాధిక, శైలజ, ఎంపీవో విమల, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





భీమదేవరపల్లి : ముల్కనూరులో మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ వంగ రవి, అధికారులు



కమలాపూర్ : ఎంపీడీవో కార్యాలయం వద్ద మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు

## ఆర్టీసీ పార్సిల్ సర్వీస్ ఆవిర్భావ దినోత్సవం

హనుమకొండ చౌరస్తా, జూన్ 19 : ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఏర్పాటు చేసి మూడేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా వరంగల్ రీజియన్ లాజిస్టిక్స్ బస్‌స్టేషన్ కౌంటర్‌లో సోమవారం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లాజిస్టిక్స్ కరీంనగర్ జోన్ ఇన్‌చార్జి కేశరాజు భానుకిరణ్ పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసీ లాజిస్టిక్స్ సేవలను మూడేళ్లుగా ఆదరించిన వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 53 కౌంటర్ల ద్వారా సేవలందిస్తున్నట్లు, త్వరలో వరంగల్‌లో డోర్ డెలివరీ చేసేందుకు ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. డోర్ డెలివరీ కోసం ఆసక్తి ఉన్న ఏజెంట్లు సంప్రదించాలని కోరారు. అనంతరం మూడేళ్లుగా పనిచేస్తున్న సిబ్బంది, హమాలీలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఎం వేణుగోపాల్, రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డీ శ్రావణ్‌కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బీ సతీశ్‌కుమార్, కౌంటర్ ఇన్‌చార్జి జీ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో గౌరవం..



ప్రతిభా పురస్కారాలతో విద్యార్థులు, గోపా బాధ్యులు

న్యూశాయంపేట, జూన్ 19 : విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్‌లో సమాజంలో మంచి గౌరవం ఉంటుందని కల్లుగీత పారిశ్రామిక ఆర్థిక సహకార కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ అన్నారు. హనుమకొండ జిల్లా గోపా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హంటర్‌రోడ్డులోని గౌడ హాస్టల్ భవనంలో చిర్ర రాజుగౌడ్ అధ్యక్షతన వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 60 మంది పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలతో నగదు అందజేశారు. అలాగే, శాలువాతో సత్కరించారు. గోపా రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రమేశ్‌బాబు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్, గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ బండి సాయన్న, భుపాలపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్, సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ పెరుమాండ్ల సత్యనారాయణ, గోపా బాధ్యులు బొల్లం విజయభాస్కర్, వడ్లకొండ వేణుగోపాల్, నేరెళ్ల దామోదర్, బోనగాని యాదగిరి, ఏసీపీ నాగయ్య, సత్యనారాయణ, పెద్ది వెంకటనారాయణ, ఎంవీ రమణ, జనార్దన్, బైరి లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి సురేశ్, చిర్ర ఉపేందర్, సునీత, రామయ్య, ఆంజనేయులు, కుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డిప్లొమా కోర్సుల్లో దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, జూన్ 19 : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు లక్ష్మీబాయి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గ్వాలియర్‌లో స్పోర్ట్స్ కోచింగ్ డిప్లొమా కోర్సులో 2023-24 విద్యాసంవత్సరానికి ప్రవేశాల కోసం హనుమకొండ జిల్లాకు చెందిన క్రీడాకారుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోతు అశోక్‌కుమార్ తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు స్పోర్ట్స్ కోచింగ్‌లో డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సుల్లో చేరడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 0751-4000887 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆధార్ క్యాంపు

హనుమకొండ, జూన్ 19 : తపాల శాఖ ఆధ్వర్యంలో ఆధార్ అప్‌డేట్ ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు హనుమకొండ సబ్‌డివిజన్ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ హరికృష్ణ తెలిపారు. ఈ మేరకు సోమవారం హనుమకొండ అడ్వకేట్స్ కాలనీలోని ఎస్ఆర్ నేషనల్ హైస్కూల్‌లో క్యాంపు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఫొటోలు, వేలిముద్రలు, చిరునామా సవరణలు చేసినట్లు తెలిపారు. జోనల్ ఇన్‌చార్జి లక్ష్మీప్రసన్న, ప్రిన్సిపాల్ అనితారెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థినులతో కలెక్టర్ సిక్తా పట్నాయక్

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్

హనుమకొండ, జూన్ 19 : జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన నగరంలోని పెద్దమ్మగడ్డ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందించి, శాలువాలతో సత్కరించారు. సోమవారం కలెక్టరేట్‌లో విద్యార్థులు ఆమెను కలిశారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన డీ గౌతమి, ఎం ఐశ్వర్య, నందిని, పింకి, అంజలి, వైష్ణవితోపాటు ప్రిన్సిపాల్ నందమూరి పద్మిని, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

## చీఫ్ విప్, కలెక్టర్‌ను కలిసి మున్నూరు కాపులు

హనుమకొండ : తమ సమస్యలు పరిష్కరించాలని వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం హంటర్‌రోడ్డులోని జూపార్క్‌లో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం రూ.5వేల కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కటకం పెంటయ్య, జిల్లా కోఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

## నేరెళ్ల వేణుమాధవ్‌కు నివాళి

హనుమకొండ చౌరస్తా, జూన్ 19 : మిమిక్రీ కళాకారుడు, పద్మశ్రీ అవార్డుగ్రహీత నేరెళ్ల వేణుమాధవ్ వర్ధంతిని గ్రేటర్ 5వ డివిజన్ హనుమాన్‌నగర్ ఫేజ్-1 కాలనీలో సోమవారం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేణుమాధవ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిరిమల్లె ప్రవీణ్, మాదారపు ఉదయ్‌కిరణ్, కుమార్‌రెడ్డి, రాజయ్య, రాజ్‌కుమార్, వెంకటేశ్, వీరగంటి శ్రవణ్, శ్రీకాంత్, సుధాకర్, రవికిరణ్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ టీ-9 టికెట్లు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, జూన్ 19 : ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు హనుమకొండ డిపో పరిధిలోని బస్సుల్లో ప్రయాణించే 12 ఏళ్లు పైబడిన మహిళల కోసం టీ-9 టిక్కెట్లు ప్రారంభించినట్లు డిపో మేనేజర్ కే బాబునాయక్ తెలిపారు. టీ-9 టిక్కెట్ ధర రూ.100తో ఎగువ ప్రయాణం 60 కిలోమీటర్లు, దిగువ ప్రయాణం 60 కిలోమీటర్లు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మొదటిసారిగా ప్రయాణికురాలు హంపీకి కండక్టర్ జీ కల్పన టీ9 టిక్కెట్ అందజేసి, అభినందనలు తెలిపారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు వెలకట్టలేనివి

కాజీపేట, జూన్ 19 : స్కౌట్ అండ్ గైడ్స్ సమాజ శ్రేయస్సు కోసం చేస్తున్న సేవలు వెలకట్టలేనివని దక్షిణ మధ్య రైల్వే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కమిషనర్ టీడీ గౌరీ శంకర్‌రావు అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కేంద్రంలో ఐదు రోజుల రాజ్య పురస్కార్ శిక్షణ శిబిరం, పరీక్షల నిర్వహణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. మొదటి రోజు గౌరీ శంకర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎల్‌టీసీ డీఆర్‌కే శర్మ, ఏఎల్‌టీ(జీ) విజయకళ, హెచ్‌డబ్ల్యూబీలు సాజీదా బేగం, కృపా, సునీత, హసీనా, లలిత, ఏఎల్‌టీ రాధిక త్రివేణి, వాహిదున్నిస్సా బేగం, ఎల్‌వోసీ నాగిరెడ్డి, ఏఎల్‌టీలు వెంకటస్వామి, హరిలాల్ నాయక్, సతీశ్‌చౌలీ, వైసీ చౌదరి, వెంకటేశ్వర్లు, ఎలియా, రవీందర్, సురేశ్‌బాబు, విద్యాసాగర్ పాల్గొన్నారు.